అంబర్‌పేట నియోజకవర్గం పరిధి గోల్నాకలో మూసీ నిర్వాసితుల గోడు వింటూ ధైర్యం చెప్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠాగోపాల్, పార్టీ నేత కార్తీక్‌రెడ్డి తదితరులు



అధైర్యపడొద్దని, అండగా ఉంటామని అంబర్‌పేట నియోజకవర్గం పరిధి గోల్నాకలో మాట్లాడుతూ మూసీ నిర్వాసిత బాధితులకు భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

తాటాకు చప్పళ్లకు భయపడ

కేటీఆర్ కాన్వాయ్‌పై దాడికి తెగబడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

- గుర్తు పెట్టుకో.. ఇది ఉద్యమ పిడికిలి
- రేవంత్‌రెడ్డికి కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): 'నీ పిల్లి కూతలకు భయపడేటోళ్లు.. నీ తాటాకు చప్పుళ్లకు వణికేటోళ్లు ఎవరూ లేరిక్కడ.. ఉద్యమాల పిడికిలి ఇది.. గుర్తుపెట్టుకో మీ తాట తీసేందుకే వచ్చిన' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం తన కాన్వాయ్‌పై కాంగ్రెస్ నాయకులు దాడి చేసిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'బడుగు, బలహీనుల గొంతులను నీ బుల్డోజర్లు తొక్కిపెట్టలే వ్.. గూండా రాజ్యాన్ని, నియంతృత్వ పాలనను సవాల్ చేసే నా స్ఫూర్తిని నీ గూండాలు ఆపలేరు' అంటూ విరుచుకుపడ్డారు. 'నీ గుండాలు నా వాహనంపై చేసిన దాడి నాకు మరింత శక్తినిస్తుంది' అని ఇలాంటి వాటితో తనను ఆపలేరని కేటీఆర్ స్పష్టంచేశారు. 'సీఎంకూల్చిన ఇండ్ల శిథిలాల్లో బాధితులు తమ జీవితాలను వెతుక్కుంటున్నారు. ఇప్పుడు మీ మంత్రులను వచ్చి చెప్పుమనండి.. వీళ్లు కూడా డబ్బులు తీసుకున్నారని! మీరొచ్చి ఆ చిట్టి తల్లులకు చెప్పం డి.. మీ ఇండ్లు కూల్చి, మాల్స్ కడుతున్నం, మీ బతుకులు బాగుపడతాయని.. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన' అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఎవర్ని పూల్ చేస్తున్నారు రాహుల్?

అదానీ, బుల్డోజర్ విషయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎవరిని పూల్ చేస్తున్నారంటూ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ 'అదానీతో ఢిల్లీలో నీది కుస్తీ, దావోస్‌లో రేవంత్ దోస్తీ! ఎవరు రైట్? ఎవరు రాంగ్?' అంటూ నిలదీశారు. 'బుల్డోజర్ రాజ్ యూపీలో తప్పు.. హైదరాబాద్‌లో ఒప్పా?.. ఫిరాయింపులపై హిమాచల్‌లో నీతులు.. తెలంగాణలో గోతులు! ఇలా ఒకే అంశంపై ఒకే వైఖరి ఉండదా మీ దిక్కుమాలిన పార్టీకి? ' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ప్రజలకు దసరాలా లేకపాయె

'ఢిల్లీకి చక్కర్లు కొడుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ గల్లీల్లో తిరిగి చూసే ఓపిక లేదా?' అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, ఏకంగా 23 సార్లు హైద్రాబాద్ – ఢిల్లీకి తిరిగారని కా నీ గల్లీలో మాత్రం తిరగడం లేదని దుయ్యబట్టారు. ఐదు లక్షలమంది రైతులు రెండు లక్షల రుణమాఫీ కోసం, 67 లక్షల మందికి రైతన్నలు రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారని, వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతో 43 ల క్షల మంది పత్తి రైతులు దళారుల చేతిలో ద గాపడి అల్లాడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'రైతు వ్యతిరేక పాలన పుణ్యమా? అని ఈ సారి తెలంగాణ ప్రజలకు దసరాలానే లేకపాయె' అంటూ వాపోయారు.

..కాంగ్రెస్ దాడి

మొదటిపేజీ తరువాయి...

గాయపడ్డారు. ఇంత జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడంపై అనుమానాలు కలుగుతున్నాయి.

అంబర్‌పేట కాంగ్రెస్ లీడర్ల పనే!

అంబర్‌పేట నియోజకవర్గంలో మూసీ నిర్వాసిత బాధితులకు మద్దతుగా నిలిచేందుకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం గోల్నాకలోని న్యూతులసీ రాంనగర్(లంక)కు కేటీఆర్ వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వస్తున్న క్రమంలో అంబర్‌పేట కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు కాన్వాయ్‌ని వెంబడించారు. అంబర్‌పేట ఛే నంబర్ నుంచి తిలక్‌నగర్, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్, విద్యానగర్ .. హిందీ మహావిద్యాలయ కూడలి నుంచి వీఎస్టీ మీదుగా వెళ్తున్న క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ తన గ్యాంగ్‌తో కాన్వాయ్‌ని అటకాయించారు. హిందీ మహావిద్యాలయ చౌరస్తాకు రాగానే మూకుమ్మడిగా కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి తెగబడ్డారు. కేటీఆర్ ఉన్న కారుపైకి ఎక్కి అద్దాలు ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా మరింత రెచ్చిపోయి ఏకంగా కాన్వాయ్ ధ్వంసానికి సిద్ధమయ్యారు. ఈ దాడిలో పలువురు బీఆర్ఎస్ నాయకులు గాయపడ్డారు. ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకుడు హుస్సేన్‌ను రౌండప్ చేసి కొట్టడంతో అతడి చేతికి గాయాలయ్యాయి. భద్రత కల్పించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే కాంగ్రెస్ కార్యకర్తలు ఇష్టారాజ్యంగా దా డికి తెగబడ్డారని బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. ఈ ఘటనలో పోలీసుల తీరు పలు అనుమానాలకు తావిస్తున్నది. కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు గుంపులుగా వస్తున్నా ఎందుకు అడ్డుకోలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పక్కా ప్లాన్ ప్రకారమే!

దాడికి వెనుక అంబర్‌పేటకు చెందిన కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉన్నదని.. పక్కా ప్లాన్ ప్రకారం చేశారని బీఆర్ఎస్ నాయకులు స్పష్టంచేస్తున్నారు. కేటీఆర్ మంగళవారం గోల్నాకకు వస్తున్నాడని తెలిసి మోత రోహిత్ అడ్డుకోవాలని ప్లాన్ చేశాడని, మొదట బర్కత్‌పుర, తర్వాత ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో ప్రయత్నించినా కుదరలేదని, గోల్నాక నుంచి తిరిగి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఇంటికి వెళ్తున్న సమయంలో అడ్డుపడి దాడికి దిగారని చెప్తున్నారు.

పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడ్డ హుస్సేన్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం సాయంత్రం నల్లకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి తెగబడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

..ఇందిరమ్మ చెప్పిందా?

మొదటిపేజీ తరువాయి...

గద్దెనెక్కిన రేవంత్.. గద్ద లెక్క వచ్చి పేదల ఇండ్లు కూలగొడుతున్నాడని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.16 వేల కోట్లతో మూసీ ప్రక్షాళనకు ప్రణాళికలు రూపొందిస్తే కాంగ్రెస్ పదిరెట్లు పెంచిందని, ఒకేసారి లక్షన్నర కోట్లకు ఎలా పెరిగిందని అడిగితే సమాధానం చెప్పేటోడు లేడని మండిపడ్డారు. కూల్చివేతల విషయంలో హైకోర్టు నిన్ననే చెప్పిందని, ఇండ్లు కూలగొడతామంటే తాము ఊరుకునేది లేదని స్పష్టం చేసిందని, అయినా సిగ్గులేకుండా శంకర్‌నగర్‌లో ఇండ్లు కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'గరీబోళ్ల ఇండ్లను కూల్చుడు కాదు.. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి.. ఆడపిల్లలకు ఇస్తానన్న రూ.2500 ఇవాలి. ముసలోళ్లకు రూ.4 వేలు, రైతులకు రుణమాఫీ, రైతుబంధు కింద రూ.15వేలు ఇవ్వాలి. ఆటో డ్రైవర్ల బోర్డు పెట్టాలి.. దమ్ముంటే గరీబోళ్లకు 2 లక్షల డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టాలి' అని డిమాండ్ చేశారు. బుల్డోజర్లను సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఒక్క కాల్ కొడితే తామంతా వస్తామని చెప్పారు. ఆర్‌బీ–ఎక్స్ పేరిట ఇంటిపై వేసే మార్కింగ్‌ను తుడిచేసి కేసీఆర్ అని రాసుకోవాలని చెప్పారు. 'కేసులకు భయపడొద్దు.. మీపై పెట్టే కేసులకు మేము నిలబడి కొట్లాడుతం' అని హామీ ఇచ్చారు.

పోలీసుల సమక్షంలోనే దాడి

- మారణాయుధాలతో వచ్చిన కాంగ్రెస్ గూండాలు
- భయపెట్టి పాలించాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నడు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 1 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ గూండాలు మారణాయుధాలతో దాడికి దిగారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఘటనపై డీజీపీ లేదా సీపీ వెంటనే స్పందించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలపై వరుసగా దాడులు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల దాడులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడి యా సమావేశంలో మాట్లాడారు. 50–60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ట్రాఫిక్ సిగ్నల్‌ను ఆపి కేటీఆర్ కాన్వాయ్‌పై మారణాయుధాలతో దాడికి దిగారని, ఇందుకు పోలీసులు సహకరించారని ఆరోపించారు. కేటీఆర్ కారుపైకి ఓ రౌడీ ఎక్కి అద్దాలు పగులగొట్టేందుకు ప్రయత్నించాడని చెప్పారు. రక్షణగా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపైనా దాడిచేశారని, ఈ దాడిలో హుస్సేన్, పవన్ గాయపడ్డారని వివరించారు.

మూడు నెలలుగా వరుస దాడులు

మూడు నెలలుగా బీఆర్ఎస్ ముఖ్య నాయకులపై కాంగ్రెస్ వరుస దాడులు చేస్తున్నదని జగదీశ్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి ఎప్పుడూ కాంగ్రెస్‌తో ఉండే వ్యక్తి కాదని, కాంగ్రెస్‌ను రేవంత్ స్పెషల్ పర్పస్ వెహికిల్‌గా మార్చుకున్నాడని, ఆ పార్టీని పాత నాయకులే రక్షించుకోవాలని చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తలా ఖమ్మం సీపీ

ఖమ్మం పోలీస్ కమిషనర్ కాంగ్రెస్ కార్యకర్తలా పనిచేస్తున్నారని, తమపైనే దాడిచేసి తమ పార్టీ కార్యకర్తలపైనే కేసులు పెడుతున్నారని జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడి జరిగిన ప్రతిచోటా కాంగ్రెస్ వాళ్లే తమవద్దకు వచ్చారని, తాము వారి దగ్గరికి వెళ్లలేదనే విషయాన్ని పోలీసులు, ప్రజలు గుర్తించాలని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దమ్ముంటే మూసీ నిర్వాసితులతో మాట్లాడాలని సవాల్ విసిరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బుల్డోజర్లతో కూల్చుడేనా ప్రజాపాలన?

గ్యారెంటీలపై నిలదీస్తారని.. మూసీని ముందరేసుకున్నరు: మర్రి జనార్దన్‌రెడ్డి ఫైర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 1: హైడ్రా.. ఒక పెద్ద డ్రామా అని మా జీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన అంటే బుల్డోజర్లతో పేదల ఇండ్లను కూల్చడమేనా అని ప్రశ్నించారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మీడియా తో మాట్లాడారు. ప్రజాపాలన కొనసాగిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి.. పేదల ఇండ్లపైకి బుల్డోజర్లను పంపడమేమిటని ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ తీరుతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు ఓటువేసి తప్పుచేశామని మధనపడుతున్నారని అన్నారు. 15 వేలకోట్లు సంపాదించాలనే కూలదోసుడుకు పూనుకున్నారని ఆరోపించారు.

రజాకార్లతో పోరాడినట్టే.. మూసీ వ్యతిరేకులతో పోరాటం: కోమటిరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): రజాకార్లు, సీమాంధ్రులతో పోరాడినట్టే, మూసీ వ్యతిరేకులతో నల్లగొండ ప్రజలు పోరాడాల్సి వస్తదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ మురుగు కారణంగా నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజలు నరకయాతన పడుతున్నారన్నా రు. నల్లగొండ జిల్లా పోరాటాల గడ్డ అని, రజాకార్లు, సీ మాంధ్రులతో పోరాడినట్టే నల్లగొండ ప్రజలంతా పోరాటం చేసే రోజు దగ్గర్లోనే ఉన్నదని పేర్కొన్నారు. మంగళవారం ఆయన జూబ్లీహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుతో నల్లగొండ సహా మూసీ పరివాహక ప్రాంతంలోని ప్రజల ఇబ్బందులు తీరిపోతాయని పేర్కొన్నారు.

గతంలోనే సరిహద్దులు..

గతంలోనే మూసీకి సరిహద్దులు నిర్ధారించారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2021లో అప్పటి సీఎం సమావేశాలు నిర్ణయించి, మూసీకి 50మీటర్ల దూరంలో బఫర్ జోన్‌ను నిర్ణయించారని తెలిపారు.

కాంగ్రెస్ గూండారాజ్ ఇక చెల్లదు

- నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ): మూసీ పరీవాహక ప్రాంతాల్లోని బడుగు, బలహీనవర్గాలకు మద్దతు తెలిపి వస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ హెచ్చరించింది. దాడిని మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి సహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఖండించారు. దాడికి పాల్పడినవారిని అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే దాడులు చేయడమా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ గాంధీ చెప్పింది ఇదేనా? ప్రతిపక్షాల మీద దాడులు చేయడమేనా ప్రజాపాలన అంటే? ఇదేనా అని ప్రశ్నించారు. కాన్వాయ్‌పై దాడికి తెగబడిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు కేటీఆర్ వెళ్తే ప్రభుత్వానికి భయమెందుకు? అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడి ప్రశ్నిం చారు. బీఆర్ఎస్‌పై జరుగుతున్న వరుస దాడులు కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావాన్ని తెలియజేస్తున్నని చెప్పారు. ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బదులివ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, బరితెగింపులకు పాల్పడుతున్నదని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ విమర్శించారు.

దసరా బొనాంజా శుభారంభం

- నేటి నుంచి షాపింగ్ ధమాకా!
- అమీర్‌పేట కేఎల్ఎం షాపింగ్‌మాల్‌లో ఆరంభం
- ఈ నెల 9 వరకు 50 ఔట్‌లెట్లలో షాపింగ్ కూపన్లు
- దసరా కొనుగోలుదారులకు రోజూ బహుమతులు
- నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో పదేండ్లుగా పాఠకులు, కస్టమర్లకు మధురానుభూతి

దసరా బొనాంజాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కేఎల్ఎం ఫ్యాషన్ మాల్, స్ట్రాటజీ హెడ్ సీవీ రావు, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రకటనల విభాగం జీఎం ఎన్ సురేందర్‌రావు

అమీర్‌పేట్, అక్టోబర్ 1: దసరా పండుగ వేళ చేసే షాపింగ్‌తోపాటు సంభ్రమాశ్చర్యాల్లో ముంచె త్తే బహుమతులను ఇంటికి తీసుకొస్తే..ఆ ఆనందం పండుగ సంతోషాలను రెట్టింపు చేస్తుంది. ప్రతి ఏటా మాదిరిగానే నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికలు సమర్పిస్తున్న దసరా అతిపెద్ద షాపింగ్ బొనాంజా శుభారంభమైంది. ఈ ఏడాది కూడా అంతే ఉత్సాహంతో కొనుగోలుదారుల కలలను నిజం చేసేందుకు మంగళవారం అమీర్‌పేట్‌లోని కేఎల్ఎం ఫ్యాషన్ మాల్‌లో కొనుగోలుదారులు, అభిమానుల సమక్షంలో దసరా షాపింగ్ బొనాంజా వైభవంగా ప్రారంభమైంది. జ్యోతి ప్రజ్వలనతో జరిగిన ఈ ఆవిష్కరణలో నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికల ప్రకటనల విభాగం జీఎం ఎన్ సురేందర్‌రావు, కేఎల్ఎం ఫ్యాషన్ మాల్ స్ట్రాటజీ హెడ్ సీవీ రావు, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం ఏజీఎంలు పీ రాములు, రాజిరెడ్డి, డిప్యూటీ మేనేజర్ సందీప్ జోషి పాల్గొన్నారు. ఈ బొనాంజకు సంబంధించి నగరంలోని ఎంపిక చేయబడిన ఔట్‌లెట్ల వివరాలతో కూడిన సమాచారం నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికల్లో రోజూ ప్రచురితమవుతాయి. ఈ అతిపెద్ద బొనాంజాకు కేఎల్ఎం షాపింగ్‌మాల్ మెయిన్ స్పాన్సర్‌గా, పవర్డ్ బై ఆల్మండ్ హౌస్, గిఫ్ట్ స్పాన్సర్‌గా బిగ్ సీ, టీవీ పార్ట్‌నర్‌గా టీ న్యూస్, డిజిటల్ పార్ట్‌నర్‌గా ఎస్ టీవీలు వ్యవహరిస్తున్నాయి. ఈ బొనాంజాకు కున్ హ్యూందయ్, హర్షటయోట, ఆరెంజ్ గ్రూప్, మానేపల్లి జువెలర్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) భాగస్వాములుగా ఉన్నాయి.

50 ఔట్‌లెట్లలో గిఫ్ట్ కూపన్లు

ఈ నెల 1 నుంచి 9 వరకు ఎంపికచేసిన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆటోమొబైల్ కంపెనీలు, టెక్స్‌టైల్, జువెల్లరీ, ప్రొప్రైటరీ వంటి ఎంపిక చేసిన 50 ఔట్‌లెట్లలో కస్టమర్లు చేసే షాపింగ్‌తో బహుమతుల కూపన్లను అందుకోవచ్చు. గత పదేండ్లుగా పాఠకులతోపాటు దసరా షాపింగ్ కొనుగోలుదారులకు రోజూ లక్కీడ్రాలో బహుమతులు గెలుచుకోవడం ద్వారా మరచిపోలేని మధురానుభూతులను పంచుతున్నది. కస్టమర్లు షాపింగ్ తర్వాత తమకు ఇచ్చిన కూపన్లలో వివరాలు పూరించి అక్కడే డ్రాప్ బాక్సులో వాటిని వేయాలి. మరుసటి రోజు లక్కీ డ్రా ద్వారా విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుంది. రోజూ లక్కీ డ్రాలో ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేస్తారు. విజేతలు 32 ఇంచుల టీవీ, స్మార్ట్ ఫోన్, గిఫ్ట్ వోచర్లు బహుమతులుగా అందుకుంటారు.

సరసమైన ధరలు.. చక్కటి ఆఫర్లు

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికల దసరా బొనాంజాకు ఏటా కేఎల్ఎం సంస్థ భాగస్వామ్యాన్ని అందిస్తున్నది.ఈ దసరాకు కేఎల్ ఎం అద్భుతమైన ఆఫర్లతో వస్తున్నాం. సరసమైన ధరలు, చక్కటి ఆఫర్లు, సరికొత్త డిజైన్లు ఉన్నాయి. నగరంలోని 10 కేఎల్ఎం ఔట్‌లెట్లలో మా కస్టమర్లకు రోజూ లక్కీ డ్రా ద్వారా బహుమతులను గెలుచుకునే చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

- సీవీ రావు, స్ట్రాటజీ హెడ్, కేఎల్ఎం ఫ్యాషన్ మాల్

పదేండ్లుగా మధురానుభూతులు

పదేండ్లుగా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికలు దసరా బొనాంజాను పాఠకుల ముందుకు తీసుకొస్తున్నాయి. ఈ బొనాంజ పాఠకులతోపాటు కొనుగోలుదారులకు మధురానుభూతులను పంచుతున్నది. మాతో కలిసి నడిచే సంస్థలకు వ్యాపారాలను పెంచుకునే అవకాశం, కస్టమర్లకు బహుమతులు దసరా బొనాంజాతో అందుతున్నాయి. నగరంలో ఎంపిక చేసిన 50 ఔట్‌లెట్లలో ఎక్కడ షాపింగ్ చేసినా దసరా బొనాంజా ఆఫర్ అందుబాటులో ఉంటుంది.

- ఎన్ సురేందర్‌రావు, జీఎం, నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ప్రకటనల విభాగం

పెద్దపులి పిల్లపై ఎలుగుబంటి ఎదురుదాడి

తడోబా అభయారణ్యం సీసీ కెమెరాలో చిక్కిన చిత్రాలు

హైదరాబాద్, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ) : అభయారణ్యంలో తిరుగులేని రారాజుగా హడలెత్తించే జంతువు పెద్దపులి. అలాంటి జాతికి చెందిన పులి పిల్ల ఎలుగుబంటి ఎదురుదాడితో తోకముడిచి పరుగులంఘించిన ఘటన తడోబా అడవుల్లో చోటు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లాకు 50 కిలోమీటర్ల దూరంలోని సరిహద్దు మహారాష్ట్ర తడోబా పులుల అభయారణ్యంగా దేశంలోనే ప్రసిద్ధిగాంచింది. మహారాష్ట్రలోని చంద్రపూర్, యావత్‌మాల్ జిల్లా సరిహద్దులో గల తడోబా పులుల అభయారణ్యంలో చెట్ల పొదల మాటున ఓ ఎలుగుబంటి తన పిల్లలతో కలిసి ఆవాసం ఏర్పర్చుకుంది. అటుగా వచ్చిన ఓ పెద్దపులి పిల్ల ఎలుగుబంటిపై దాడికి ప్రయత్నించగా, తల్లి ఎలుగుబంటి ఉగ్రరూపం దాల్చి ఎదురుదాడికి దిగింది. ఎలుగుబంటి ధాటికి తట్టుకోలేని పెద్దపులి పిల్ల తోకముడిచి పరుగుపెట్టగా, ఎలుగుబంటి వెంటాడిన వీడియో అక్కడి అటవీశాఖ సీసీ పుటేజీకి చిక్కింది. ఈ వీడియో పుటేజీని అటవీశాఖ అధికారులు తాజాగా విడుదల చేయగా నెట్‌లో వైరల్ అవుతోంది.